


జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

మంగళవారం 10-6-2025 పేజీలు : 6



## నవంబర్ నాటికి ఇందిరా మహిళా శక్తి భవనాలు

# పూర్తి చేయాలి

- రాష్ట్ర పంచాయతీ రాజ్/గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి వర్యులు దాసరి అనసూయ (సీతక్క)
- పెట్రోల్ పంప్ ఏర్పాటు అనువైన స్థలాలను వెంటనే ఎంపిక చేయాలి
- సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన భూములను 10 రోజుల్లో గుర్తించాలి
- జూన్ 12న పండగ వాతావరణం లో పాఠశాలల పున ప్రారంభం చేయాలి
- బడి బాట, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి సీతక్క

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), జూన్ 09: నవంబర్ నాటికి జిల్లాలో చేపట్టిన నూతన ఇందిరా మహిళా శక్తి భవనాలు పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ , గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి వర్యులు దాసరి అనసూయ (సీతక్క అన్నారు.సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి వర్యులు దాసరి అనసూయ (సీతక్క) ,సి.ఎస్ కే.రామ కృష్ణా రావు లతో కలిసి బడి బాట, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. మంత్రి వర్యులు దాసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ, మహిళా శక్తి భవనాలకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా గత నవంబర్ మాసంలో శంకుస్థాపన చేసుకున్నామని, చాలా జిల్లాలో వీటి పురోగతి ఆశించిన స్థాయిలో లేదని అన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్ల సమన్వయం చేసుకుంటూ నిర్దేశించుకున్న గడువు లోపు పనులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు ఏకరూప దుస్తులు కుట్టు పనులు వేగంగా జరిగాయని, దీనికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు.

మిగతా 4లో...



# మంత్రిపైనే ఆశలు..

- పునరుద్ధరణకు నోచుకోని ఎన్డీఎస్ఎల్ - నిధుల లేమితో జరగని కొండగట్టు అభివృద్ధి
- తీరని కొత్త మండలాల ఆకాంక్ష - నేడు మంత్రి హోదాలో తొలిసారి జిల్లాకు అడ్లూరి రాక

జగిత్యాల, మే 9: రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో ఆదివారం అమాత్యుడిగా బాధ్యతలు చేపట్టిన ధర్మపురి ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌పై ప్రజలు కోటి ఆశలను పెంచుకుంటున్నారు. జిల్లా అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కృషి చేస్తారనే నమ్మకంతో ఉన్నారు. ముత్యంపేట నిజాం దక్కన్ షుగర్ కర్మాగారం (ఎన్డీఎస్ఎల్) పునరుద్ధరణ, కొండగట్టు దేవస్థానం పర్యాటక అభివృద్ధి, ధర్మపురి దేవస్థాన అభివృద్ధి, రోళ్లవాగు ప్రాజెక్టు, సూరారం ప్రాజెక్టుల అభివృద్ధి పనులు, జగిత్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాల భవన నిర్మాణం పూర్తి చేయడం, కోరుట్ల పశు వైద్య కళాశాలకు యూనివర్సిటీ హోదా తదితర సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్న ఆశతో ప్రజలు ఉన్నారు. ఉమ్మడి జిల్లాలో ఏకైక వ్యవసాయాధారిత పరిశ్రమగా గుర్తింపు పొందిన ముత్యంపేట ఎన్డీఎస్ఎల్ కర్మాగారం లే ఆఫ్‌తో మూతపడి ఏడేళ్లుగా తెరుచుకోవడం లేదు. లేఆఫ్ విధించాక యంత్రాల నిర్వహణ ఉండడం లేదు. రూ.300 కోట్ల విలువ చేసే పలు యంత్రాలు ఆయిలింగ్ లేక తుప్పు పడుతున్నాయి. ఎన్డీఎస్-ఎల్ చక్కెర కర్మాగారం పరిధిలో 500 మంది పర్మనెంట్, సీజనల్, కాంట్రాక్ట్ వర్కర్లు పనిచేసేవారు. 150 లారీల్లో చెరుకును కర్మాగారానికి చేర్చడం జరుగుతుండేది. ప్రస్తుతం వీరంతా వీధిన పడి ప్రత్యామ్నాయ ఉపాధిని వెతుక్కుంటున్నారు. జిల్లాలో చెరుకు సాగు గణనీయంగా తగ్గిపోయింది. కాంగ్రెస్ సర్కారు ఏర్పడిన అనంతరం ఫ్యాక్టరీలను పునరుద్ధరించడానికి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయడం, ఫ్యాక్టరీ బకాయిలను చెల్లించి రుణ విముక్తి కల్పించడం వంటి చర్యలను తీసుకుంది. ఈ నేపథ్యంలో జిల్లాలో చెరుకు సాగుకు, ఫ్యాక్టరీకి పూర్వవైభవం రావాలన్న ఆకాంక్షతో సంబంధిత వర్గాలున్నాయి.

మిగతా 6లో...

# యువత క్రమశిక్షణతో కృషిచేసి లక్ష్యాన్ని సాధించాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

సి.ఎస్.ఆర్ క్లబ్ అగ్నివీర్ శిక్షణ కేంద్రం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి(ప్రజా జ్యోతి),, జూన్-09: యువత క్రమశిక్షణతో కృషిచేసి లక్ష్యాన్ని సాధించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం రామగుండం (గోదావరిఖని)లోని సి.ఎస్.ఆర్ క్లబ్ అగ్నివీర్ శిక్షణ కేంద్రం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,అగ్ని వీర్ పరీక్షలకు సిద్ధమయ్యే యువకులకు ఉచిత శిక్షణ అందించేందుకు సింగరేణి సంస్థ అవసరమైన స్థలం కేటాయించిందని, అదేవిధంగా నాణ్యమైన శిక్షణ యువతకు అందించేందుకు అవసరమైన నిధులను ఎన్టిపిసి రామగుండం సంస్థ స్పాన్సర్ షిప్ చేసినందుకు కలెక్టర్ అభినందించారు.

మిగతా 3లో...



# డాక్టర్ అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగాలి

## సమతా ఫౌండేషన్, సమతా గ్రంథాలయ నిర్వాహకురాలు దుర్గం ప్రమీల నగేష్



పాలకుర్తి ,(ప్రజా జ్యోతి) జూన్ 9: భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగాలని సమతా ఫౌండేషన్, సమతా గ్రంథాలయ నిర్వాహకురాలు దుర్గం ప్రమీల నగేష్ అన్నారు. పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలంలోని ఈసాల తక్కల్లపల్లిలో ఆదివారం రోజున సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ నిర్వాహకులు మార్వల్ దుర్గం నగేష్ అధ్యక్షతన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ సాధన కమిటీ అధ్యక్షులు గాలిపెల్లి దుర్గయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం ఎమ్మెల్యే దంపతులు హాజరై అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి మాట్లాడిన అనంతరం సమతా ఫౌండేషన్, గ్రంథాలయ నిర్వాహకురాలు దుర్గం ప్రమీల నగేష్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నుద్దేశించి మాట్లాడారు. డాక్టర్ అంబేద్కర్ చిన్ననాటి నుండే చదువుపై మక్కువ కలిగి ఉన్నారని, ఆయనకు చదువు అంటే ఎంతో ఇష్టంఅని, ఆయన చదువును ఒక సాధనంగా భావించి సమాజంలో మార్పు తీసుకురావాలని చూశారని తెలిపారు. అంబేద్కర్ చిన్ననాటి నుండి చదువుపై ఉన్న మక్కువ ఆయనకు ఉన్నత విద్యను అభ్యసించేలా చేసిందని అన్నారు, తర్వాత ఆయన ఒక గొప్ప మేధావి, న్యాయవాది, ఆర్థికవేత్త, రాజకీయవేత్త, సామాజిక సంస్కర్తగా ఎదిగారని తెలిపారు. ఎన్ని కష్టాలు వచ్చినా ఎన్ని అవమానాలు ఎదురైనా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చదువును వదల లేదన్నారు. మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగుతూ 18 డిగ్రీలు పూర్తి చేసుకొని ప్రపంచంలోనే గొప్ప మేధావిగా ఎదిగారని కొనియాడారు. ఆయన ఇచ్చిన రాజ్యాంగం ద్వారానే మనమంతా స్వేచ్ఛ సమానత్వంతో బ్రతుకుతున్నామని తెలిపారు. అన్నగారిన వర్గాలు నిమ్న జాతులు మహిళలు నడివీధిలో తిరుగుతున్నామంటే అంబేద్కర్ పెట్టిన భిక్షనే అని అన్నారు. అంబేద్కర్ వెనుక రమాబాయి కృషి ఎంతో ఉందని, అమ్మ రమాబాయి త్యాగం గొప్పదని అన్నారు. వారి ఆశయాల కనుగుణంగా మనమంతా ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ గాలిపెల్లి శ్రీశైలం , ఆలయ ఫౌండేషన్ సీఈవో రాజేందర్, విగ్రహ దాత ఆసంపల్లి శ్రీనివాసు, శిలాఫలక దాత ఆరుముళ్ళ శ్రీనివాస్, మాదిగ మిత్ర మండలి ఉపాధ్యక్షులు కోటగిరి పాపయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, తెలంగాణ రైతు సంఘం అధ్యక్షులు వర్ణ వెంకటరెడ్డి, తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న, ఆల్ ఇండియా అంబేద్కర్ సంగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, న్యూ ఇండియా పార్టీ అధ్యక్షులు జె బీ రాజు, బీఎస్పీ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఇరుకుల్ల రాజనర్సయ్య, నేతకాని మహర్ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గొల్ల రాజ్ కుమార్, దుర్గం కుమార్, డాక్టర్ అంబేద్కర్ విగ్రహ సాధన కమిటీ సభ్యులు రెడ్డపాక రాములు, గాలిపల్లి వెంకటస్వామి, కాంపల్లి రాజలింగు, ఎస్ తిరుపతి మాజీ వైస్ ఎంపీపీ ఎర్రం స్వామి, మాజీ సర్పంచ్ ముక్కెర రాజకుమారి -శ్రీనివాస్ ,బోధిసత్వ సమాజ్ అధ్యక్షులు దాదామా, ఉపాధ్యక్షులు కొండగుర్ల మల్లేష్, సెక్రటరీ కామెర మల్లేష్, గాయనీ కామెర పద్మ, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కెజీబీవీ సుల్తానాబాద్‌లో వంటకాల శిక్షణా శిబిరం



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), జూన్ 9: ,2025 జూన్ 9న సుల్తానాబాద్ కెజీబీవీలో వంటకాలను మరింత రుచికరంగా , పరిశుభ్రంగా తయారు చేయడం కోసం ప్రత్యేక శిక్షణా శిబిరం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని జి సి డి వో కవిత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ""పిల్లలకు మంచి ఆరోగ్యాన్ని అందించాలంటే శుభ్రతతో పాటు పోషకాహారాన్ని కూడా ప్రాముఖ్యతనువ్వాలన్నారు. ఈ శిక్షణలో కొత్త మెనూ వివరంగా తెలిపారు. తగిన పరిమాణాలు, తయారీ పద్ధతులు ప్రాక్టికల్‌గా చూపించబడిన ఈ శిబిరంలో వంట సిబ్బంది స్వయంగా వండడం జరిగింది. ఈ సందర్భంగా గుడ్డు బుజ్జి వడ, బొండా, పకోడీ వంటి స్నాకులు, అలాగే కందగడ్డ, చామగడ్డ కూరలు, గుడ్డు టమోటా వంటి కొత్త రుచుల పరిచయం చేశారు.ఈ శిక్షణా శిబిరం ద్వారా వంటల లో కొత్త ఉత్సాహం నెలకొంది. విద్యార్థులకు ఆరోగ్యకరమైన రుచికరమైన భోజనాన్ని అందించాలనే లక్ష్యంతో నిర్వహించినట్లు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

## ఎంఈఓ ఆరెపల్లి రాజయ్య



సుల్తానాబాద్ జూన్ 9 (ప్రజా జ్యోతి): ప్రభుత్వ పాఠశాల లో నాణ్యమైన విద్య లభిస్తుందని మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య అన్నారు. సోమవారంబడిబాట కార్యక్రమంలో భాగంగా కనుకుల గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించారని , ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని, ఆరవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులకు డిజిటల్ విద్యా బోధన ,ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ ఉదయం రాగి జావా అందించి మధ్యాహ్నం సన్న బియ్యంతో కూడిన రుచికరమైన భోజనం అందిస్తున్నామని. ప్రతినెల మూడో శనివారం విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థుల ప్రగతి పై సమీక్ష ఉంటుందన్నారు. ప్రైవేటుకు దీటుగా విద్యాబోధన జరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను చేర్పించాలని వివరించారు.పాఠశాల ప్రారంభం రోజునే రెండు జతల యూనిఫార్మ్ ఉచిత పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ లు అందజేస్తామని తెలిపారు.పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు, హాజరు శాతం కలిగివున్న విద్యార్థుల ను సన్మానించారు. 10 లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి అందించారు. పాఠశాల శ్రేయోభిలాషులు మారుపాక సర్సయ్య చేతుల మీదుగా బడిబాట కరపత్రాలను ఆవిష్కరించి. బడిబాట ప్రతిజ్ఞ నిర్వహించారు. పి హెచ్ ఎస్ కనుకల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయ బృందం, గ్రామపంచాయతీ సెక్రటరీ రాధా మాజీ సర్పంచ్ పోలు అంజయ్య మాజీ ఎంపీటీసీ మీస సత్యనారాయణ ప్రజా ప్రతినిధులు , అంగన్వాడి కార్యకర్తలు ఆశ వర్కర్లు , స్వశక్తి సంఘాల మహిళలు గ్రామ పెద్దలు, యువకులు, విద్యార్థులు , తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# యువత క్రమశిక్షణతో కృషిచేసి లక్ష్యాన్ని సాధించాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### సి.ఎస్.ఆర్ క్లబ్ అగ్నివీర్ శిక్షణ కేంద్రం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి),, జూన్-09: యువత క్రమశిక్షణతో కృషిచేసి లక్ష్యాన్ని సాధించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం రామగుండం (గోదావరిఖని)లోని సి.ఎస్.ఆర్ క్లబ్ అగ్నివీర్ శిక్షణ కేంద్రం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,అగ్ని వీర్ పరీక్షలకు సిద్ధమయ్యే యువకులకు ఉచిత శిక్షణ అందించేందుకు సింగరేణి సంస్థ అవసరమైన స్థలం కేటాయించిందని, అదేవిధంగా నాణ్యమైన శిక్షణ యువతకు అందించేందుకు అవసరమైన నిధులను ఎన్టిపిసి రామగుండం సంస్థ స్పాన్సర్ షిప్ చేసినందుకు కలెక్టర్ అభినందించారు. ఏప్రిల్ మాసం నుంచి నేటి వరకు ఉచిత వసతి తో కూడిన శిక్షణ 140 మంది అభ్యర్థులకు అగ్నివీర్ రాత పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేందుకు అందించామని అన్నారు. రాబోయే రోజుల్లో వీరికి ఫిజికల్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించేందుకు అవసరమైన శిక్షణ కూడా ఉచితంగా అందించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.అగ్ని వీర్ క్యాంపు విజయవంతంగా నిర్వహించిన సిబ్బందికి కలెక్టర్ అభినందనలు తెలిపారు. గత 2 నెలలుగా శిక్షణ శిబిరంలో అలవర్చుకున్న క్రమ శిక్షణ జీవితంలో కొనసాగించాలని కలెక్టర్ యువతకు సూచించారు. రాబోయే రోజుల్లో జరిగే అగ్ని వీర్ రిక్రూట్మెంట్ పరిధిలో ఇక్కడ శిక్షణ అందుకున్న 140 మంది అభ్యర్థులు రాత పరీక్ష లో ఎంపిక కావాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులు విజయవంతంగా ఎంపిక జరిగినప్పుడే ఇటువంటి శిక్షణ శిబిరాలకు విలువ ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి జనరల్ మేనేజర్ లలిత్ కుమార్, ఎన్ టి పి సి జనరల్ మేనేజర్ ప్రవీణ్ చౌహాన్, రామగుండం ఏసిపి ఎం రమేష్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి సురేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## బడిబాటలో పాల్గొన్న ఎమ్మెల్యే

చొప్పదండి, జూన్ 9(ప్రజా జ్యోతి): మండలంలోని చాకుంట గ్రామంలో సోమవారం జరిగిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే ప్రాధాన్యత అంశంగా తీసుకుని అన్నివిధాల సౌకర్యాలు కల్పించడంతో పాటు ఉపాధ్యాయుల సమస్యలను కూడా పరిష్కారం చేస్తున్నామన్నారు. భావి భారత పౌరులను తీర్చిదిద్దే విద్యాలయాలపై గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయానా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని ఇది చాలా శుభపరిణామమని కొనియాడారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి మోహన్, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.



## రోస్టర్ రికార్డుల పరిశీలనలో చీఫ్ లైజన్ ఆఫీసర్

**- రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్‌లో ఎస్.టి. ఉద్యోగుల రిజర్వేషన్ అమలుపై సమీక్ష**

రామగిరి, జూన్ 9 (ప్రజాజ్యోతి) :సింగరేణి సంస్థలో షెడ్యూల్డ్ తెగల ఉద్యోగుల నియామకాల్లో రిజర్వేషన్ అమలుపై చీఫ్ లైజన్ ఆఫీసర్ వీసం కృష్ణయ్య సోమవారం ఆర్జీ–3 జీఎం కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. రామగుండం–3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలో పనిచేస్తున్న ఎన్‌సీడబ్ల్యూఏ ఉద్యోగులకు సంబంధించిన రోస్టర్ రికార్డులను జీఎం కార్యాలయంలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎ.భాస్కర్ రావు, బి.నాగేశ్వరరావు పాల్గొన్నారు. నియామకాలు, పదోన్నతుల వివరాలను పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం అందజేశారు. ఏరియాలో అమలవుతున్న రూల్ ఆఫ్ రిజర్వేషన్ పద్ధతులపై వీసం కృష్ణయ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. సివిల్ విభాగంలో జరుగుతున్న కాంట్రాక్ట్ కార్యకలాపాలలో ఎస్.టి. రిజర్వేషన్ అమలు పరిస్థితిని కూడా పరిశీలించారు. ఏరియాలో షెడ్యూల్డ్ తెగల ఉద్యోగులకు సంబంధించిన బ్యాక్‌లాగ్ ఖాళీలపై అవగాహన కల్పించాల్సిన అవసరముందని అధికారులను కోరారు. అర్హత ప్రమాణాలు స్పష్టంగా తెలియజేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్వోటు జీఎంలు యం.రామ్మోహన్, బి.వి.సత్యనారాయణ, లైజన్ ఆఫీసర్ ఎల్.వినాయక్, ఎస్.టి. ఉద్యోగుల సంక్షేమ సంఘ ప్రతినిధులు బి.హనుమండ్లు, ఎం.జగన్నాయక్, విభాగాధిపతులు కె.చంద్రశేఖర్, బి.రాజేంద్ర కుమార్, అధికారులు గుర్రం.శ్రీహరి, పి.రాజేశం, ఆఫీస్ సూపరింటెండెంట్ టి.వి.సురేష్ బాబు, శ్రావణి చంద్ర తదితరులు పాల్గొన్నారు.



## గడ్డి మందు తాగి వివాహిత ఆత్మహత్య

చొప్పదండి ,జూన్ 9 ( ప్రజాజ్యోతి): చొప్పదండి మండలంలోని చాకుంట గ్రామానికి చెందిన ఎద్ద తేజసాయిశ్రీ (30) అనే వివాహిత గడ్డి మందు తాగి చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు ఎస్సై నరేష్ రెడ్డి తెలిపారు. ఈనెల 5న రాత్రి భర్త జగన్ ఇంటికి రాలేదని, 6వ తేదిన భర్తతో గొడవ పెట్టుకుంది. మనస్థాపంతో క్షణికావేశంలో అదే రోజు ఉదయం గడ్డి మందు తాగింది. విషయం కరీంనగర్ లో ఉన్న తన చిన్నమ్మకు తనే ఫోన్ చేసి చెప్పగా 108 లో చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ లోని ఒక ప్రైవేట్ హాస్పిటల్లో చేర్పించగా చికిత్స పొందుతూ మరణించారు. మృతురాలికి ఒక పాప, ఒక బాబు ఉన్నారు. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు చొప్పదండి తాహశీల్దార్ నవీన్ కుమార్, చొప్పదండి ఎస్ఐ నరేష్ రెడ్డి మార్చురీకి చేరుకొని పంచనామా నిర్వహించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.



# నవంబర్ నాటికి ఇందిరా మహిళా శక్తి భవనాలు పూర్తి చేయాలి

**రాష్ట్ర పంచాయతీ రాజ్‌గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి వర్యులు దాసరి అనసూయ (సీతక్క)**

**పెట్రోల్ పంప్ ఏర్పాటు అనువైన స్థలాలను వెంటనే ఎంపిక చేయాలి**

**సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన భూములను 10 రోజుల్లో గుర్తించాలి**

**జూన్ 12న పండగ వాతావరణం లో పాఠశాలల పున ప్రారంభం చేయాలి**

**బడి బాట, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి సీతక్క**






**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), జూన్ 09:** నవంబర్ నాటికి జిల్లాలో చేపట్టిన నూతన ఇందిరా మహిళా శక్తి భవనాలు పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ %డ% గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి వర్యులు దాసరి అనసూయ (సీతక్క అన్నారు.సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పంచాయతీ రాజ్ %డ% గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి వర్యులు దాసరి అనసూయ (సీతక్క) ,సి.ఎస్ కే.రామ కృష్ణా రావు లతో కలిసి బడి బాట, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. మంత్రి వర్యులు దాసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ, మహిళా శక్తి భవనాలకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా గత నవంబర్ మాసంలో శంకుస్థాపన చేసుకున్నామని, చాలా జిల్లాల్లో వీటి పురోగతి ఆశించిన స్థాయిలో లేదని అన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్ల సమన్వయం చేసుకుంటూ నిర్దేశించుకున్న గడువు లోపు పనులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు ఏకరూప దుస్తులు కుట్టు పనులు వేగంగా జరిగాయని, దీనికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. జూన్ 12న పాఠశాలలో పునః ప్రారంభోత్సవం సందర్భంగా పండగ వాతావరణం లో పిల్లలకు ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల పునః ప్రారంభోత్సవం సందర్భంగా పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రం చేయాలని పిచ్చి మొక్కలను పూర్తిస్థాయిలో తొలగించాలని, వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అన్నారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక కార్యక్రమాలు చేపట్టామని ఇందులో భాగంగా మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంప్ లను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లాలో పెట్రోల్ పంప్ ఏర్పాటుకు అనువైన స్థలాలను ఎంపిక చేయాలని, ఒక పెట్రోల్ పంప్ ఏర్పాటు వల్ల 10 కుటుంబాలు బాగు పడతాయని మంత్రి అధికారులను ఆదేశించారు. మహిళా సంఘాల ద్వారా రైస్ మిల్స్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లు స్థాపన, ఆర్టీసీ కు అద్దె బస్సులు నడపడం వంటి అనేక కార్యక్రమాల అమలు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గ్రామీణ ప్రాంతాలు, గిరిజన ప్రాంతాల్లో మహిళలకు అవగాహన కల్పిస్తూ నూతన మహిళ సంఘాలను ఏర్పాటు చేయాలని, పేదరికం అధికంగా ఉండే ప్రాంతాలలో అవగాహన కల్పిస్తూ మహిళా గ్రూపుల వల్ల కలిగే బెనిఫిట్స్ పై అవగాహన కల్పించాలని అన్నారు. ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల దగ్గర రుణాల కోసం మహిళలు పోయే దుస్థితి రాకుండా, జిల్లాలో పూర్తి స్థాయిలో నూతన మహిళా సంఘాలను తయారు చేసి మహిళలను గ్రూపు లలో జాయిన్ చేయాలని అన్నారు.మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల ఏర్పాటు ప్రక్రియ గాంధీ జయంతి నాటికి పూర్తి చేయాలని అన్నారు. ప్రతి జిల్లాలో మహిళా సంఘాల ద్వారా విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కోసం సబ్ స్టేషన్ పరిధిలో 8 ఎకరాల అనువైన భూమి 10 రోజుల్లో గుర్తించాలని అన్నారు.సీఎస్ కె.రామకృష్ణా రావు మాట్లాడుతూ,100 శాతం పిల్లలు బడులలో ఎన్ రోల్మెంట్ కల్పి ఉండాలని అన్నారు. బడికి వచ్చే పిల్లలకు నాణ్యమైన విద్య అందేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. వేసవి సెలవులలో జిల్లా కలెక్టర్ల సహకారంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దాదాపు లక్షా 12 వేల ఉపాధ్యాయులకు 5 రోజుల పాటు నూతన బోధన పద్ధతుల పై శిక్షణ అందించామని అన్నారు. 10వ తరగతి పూర్తిగా సాధించిన విద్యార్థులు తప్పనిసరిగా పై చదువులు చదివేలా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరువ చూపాలని సీఎస్ సూచించారు. పాఠశాలలు ప్రారంభించిన మొదటి రోజే పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తుల పిల్లలకు పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. బడి బాట కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సదుపాయాలు, ఏఐ టూల్స్ ద్వారా అందిస్తున్న ప్రాథమిక విద్య, డిజిటల్ తరగతులు, పాఠశాలల్లో వచ్చిన మార్పులను వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్స్ పెంచాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలతో ప్రత్యేక సమావేశంలో నిర్వహించే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఎన రోల్మెంట్ గురించి చర్చించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 20 లక్షల పైగా విద్యార్థులు చదువుతున్నారని, పిల్లలు ఏం నేర్చుకుంటున్నారు బడులలో అనే అంశం పట్ల మనం మరింత మెరుగ్గపర్చుకోవాల్సి ఉంటుందని అన్నారు. తొలిమెట్టు కార్యక్రమం మరింత సమర్థవంతంగా అమలు చేయాలని, దీని పై కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించి రెగ్యులర్ గా తనిఖీలు చేయాలని సీఎస్ ఆదేశించారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను రూపొందించాలని పెట్టుకున్న లక్ష్యం నెరవేరాలంటే మహిళలను భాగస్వామ్యం చేయడం చాలా కీలకమని సీఎస్ పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద వివిధ వాణిజ్య వ్యాపార యూనిట్ల మహిళలచే గ్రౌండింగ్ చేయాల్సి ఉంటుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల ఏకరూప దుస్తులు కుట్టిన మహిళలందరికి కుట్టు కూలీ 75 రూపాయల ప్రభుత్వం విడుదల చేసిందని, ఈ నిధులను సంబంధిత మహిళలకు త్వరగా చేరేలా చూడాలని అన్నారు. 110 కోట్ల రూపాయలతో 22 నూతన జిల్లాల్లో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి భవనాలను నిర్మిస్తుందని, వీటిలో ప్రభుత్వం 19 కోట్ల రూపాయల విడుదల చేసిందని, కలెక్టర్ స్థానిక పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో రివ్యూ నిర్వహించి పనులు వేగవంతం చేయాలని, నవంబర్ 19 నాటికి ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణం పూర్తి కావాలని అన్నారు.నారాయణపేట జిల్లాలో మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంప్ ఏర్పాటు చేశామని , అదే విధంగా అన్ని జిల్లాలలో పెట్రోల్ పంప్ ఏర్పాటు చేసేందుకు కలెక్టర్ అనుకూలంగా ఉన్న 6 నుంచి 10 గుంటల భూమి గుర్తించాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో ఏకరూప దుస్తులు కుట్టు పనులు చివరి దశకు చేరుకున్నాయని, పెండింగ్ ఉన్న 4 వేల జతల కుట్టు పనులు రేపటి వరకు పూర్తి చేస్తామని అన్నారు. ఇందిరా మహిళా శక్తి భవనం నిర్మాణ పనులు బేస్మెంట్ స్థాయికి చేరుకున్నాయని, నవంబర్ 19 నాటికి వీటిని పూర్తి చేస్తామని అన్నారు. పెద్దపల్లి టౌన్ మధ్యలో పెట్రోల్ పంప్ ఏర్పాటుకు భూమి గుర్తించామని, హెచ్.పి.సి.ఎల్ ఫిజిబుల్ రిపోర్ట్ రాగానే ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి మూఢంసోమవారం తో ముగిసిన శుభకార్యాలు

**-గురుపాడ్యమి,ఆశాడం వలన 54 రోజుల పాటు శుభకార్యాలకు సెలవు**



**జగిత్యాల , జూన్09, ప్రజాజ్యోతిః** జగిత్యాల పట్టణంలోని కూర్మాచలం నరేష్ మూడం గురించి వివరిస్తూ **మూఢం అంటే ఏంటి!!!**మూఢం అంటే శుభకార్యాలు చేయడానికి వీలులేని రోజులు. ఏ పని చేయకుండా పనికిరాని కాలంగా, విడిచిపెట్టే కాలంగా దీనిని భావిస్తారు.హిందువులు గ్రహాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు. గ్రహస్థితి సరిగ్గా లేకపోతే శుభకార్యాలు చేయరు.మూఢం సమయంలో శుభకార్యాలు చేయకూడదు. కొన్ని తప్పులు కూడా ఎట్టి పరిస్థితుల్లో చేయకూడదు.ఎందుకు మూఢం వస్తుంది, ఈ సమయంలో ఎందుకు శుభకార్యాలు చేయకూడదు?**మూఢం అనేది రెండు రకాలుః**1) గురు మూఢం,2) శుక్ర మూఢం అని అంటారు.

ఇక ఇప్పుడు వచ్చేది జూన్ 10వ తేదీ నుంచి జూలై 8వ తేదీ వరకు గురు మూఢం.ఈ సమయంలో జాగ్రత్తగా ఉండాలి. ఎటువంటి శుభకార్యాల చేయకూడదు. ఈ మూఢం రోజుల్లో శుభకార్యాలు చేస్తే ఇంట్లో చెడు సంఘటనలు చోటు చేసుకునే అవకాశం ఉంది.మూఢం సమయంలో శుభకార్యాలు చేస్తే ఆర్థిక నష్టం కూడా కలగవచ్చు.ఈ సమయంలో శుభకార్యాలు చేయరు. శుభకార్యాలు ఎప్పుడూ కూడా గురు బలం, శుక్ర బలం ఉంటేనే జరుపుతారు.ఈ మూఢం సమయంలో గురు గ్రహానికి శుక్ర గ్రహానికి తక్కువ శక్తి ఉంటుంది. ఈ రెండు గ్రహాలు బలహీనంగా ఉంటే ఏ పని చేసినా కలిసి రాదు. అందుకే దీనిని మూఢం అని అంటారు.మూఢం సమయంలో ఏం చేయకూడదు?మూఢం సమయంలో 1)పెళ్లిచూపులు నిర్వహించడం వంటివి చేయకూడదు.2)పెళ్లిళ్లు కూడా ఈ సమయంలో జరపకూడదు. ఒకవేళ పెళ్లిళ్లు జరిపిస్తే కొత్త దంపతుల మధ్య సఖ్యత ఉండదు. గొడవలు పడుతూ ఉంటారు. విడిపోయే అవకాశాలు ఉన్నాయి.శుభకార్యాలని ఈ మూఢం సమయంలో ప్రారంభించకూడదు. అలా చేస్తే చెడు జరిగే ప్రమాదం ఉంది.3)లగ్న పత్రికలు రాసుకోకూడదు. పెళ్లి పత్రికల జోలికే వెళ్ళకూడదు.4)మూఢం సమయంలో పెళ్లి మాటలు మాట్లాడటం కూడా తప్పు.5)పసి పిల్లలకు పుట్టు వెంట్రుకలు తీయించకూడదు.6) కొత్త వ్యాపారాలని మొదలుపెట్టకూడదు. పుట్టు వెంట్రుకలు ఈ సమయంలో తీస్తే పిల్లలకు దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది.7)చెవులుకుట్టించకూడదు.8)కొత్త వాహనాలు కొనుగోలు చేయరాదు.9)శంకుస్థాపన చేయడం వంటివి కూడా చేయకూడదు.10)ఈ సమయంలో కొత్త ఇంట్లోకి మారడం,సొంత ఇంటికి వెళ్లిపోవడం లాంటివి చేయకూడదు. అలా చేస్తే కుటుంబ సమస్యలు వస్తాయి. 11)దేవుడికి మొక్కులు చెల్లించుకోవడం కూడా ఈ మూఢం సమయంలో చేయకూడదు.

12)వ్రతాలు చేయడం, విగ్రహ ప్రతిష్టాపనలు లాంటివి కూడా చేయకూడదు.13)ఈ మూఢం సమయంలో వైభవంగా పుట్టిన రోజులు చేయకూడదు.

14)చెరువులు తవ్వడం, కొత్త వ్యాపారాలు మొదలుపెట్టడం, ఇంట్లో బంగారాన్ని తాకట్టు పెట్టడం ఇలాంటివి చేస్తే లక్ష్మీదేవి ఇంటి నుంచి బయటకు వెళ్ళిపోతుంది.

**మూఢం సమయంలో ఏం చేయవచ్చుః**

%1)చిన్న పిల్లలకు అన్నప్రాసన చెయ్యచ్చు.

2)దూర ప్రయాణాలు చెయ్యచ్చు.

3)ఇంటికి ఏమైనా చిన్న చిన్న మరమ్మతులు ఉంటే కూడా చేయించుకోవచ్చు.

4)భూముల అమ్మడం, భూములు కొనడం వంటివి చేయొచ్చు.

5)అగ్రిమెంట్లు రాసుకోవడంలో తప్పులేదు.

6)రిజిస్ట్రేషన్లు చేయించుకోవడం లాంటివి కూడా చేయొచ్చు.

7)విదేశాలకు వెళ్లడం, కొత్త ఉద్యోగంలో చేరడం వంటివి చేయొచ్చు.

8)కొత్త బట్టల్ని కొనుగోలు చేయొచ్చు.

9)ఏదైనా పుణ్యక్షేత్రానికి వెళ్లొచ్చు. 10)దేవాలయాల్లో అన్నదానాలు చేయడం, సీమంతం వేడుకలు చేసుకోవడం, దైవ కార్యాలను నిర్వహించడం చేయొచ్చు.

11)నవగ్రహ శాంతులు, హోమాలు చేయించుకోవచ్చు.

12)మూఢం సమయంలో బాలింతలు, గర్భిణీలు ప్రయాణం చేయడం మంచిది కాదు. ఒకవేళ చేయాల్సి వస్తే అశ్విని లేదా రేవతి నక్షత్రాల్లో ప్రయాణం చేయొచ్చు అని తెలిపారు.

# పదవి విరమణ పొందిన హోంగార్డుకు ఘన సన్మానం



**కరీంనగర్ క్రైం,జూన్ 09,ప్రజాజ్యోతి:** కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని గంగాధరలో విధులు నిర్వహించిన హోంగార్డు నర్సయ్య సోమవారం పదవివిరమణ పొందిన సందర్భంగా కమీషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలులో ఘనంగా సన్మానించారు,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి హాజరై హోంగార్డు నర్సయ్యను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు,ఈ సందర్భంగా సీపి మాట్లాడుతూ 35 ఏళ్ల సుదీర్ఘ కాలం పాటు హోంగార్డుగా శాఖకు విశేష సేవలు అందించడం అభినందనీయమని అన్నారు,పదవీ విరమణ పొందిన హోంగార్డు వారి కుటుంబానికి పోలీస్ శాఖ అండగా ఉంటుందన్నారు,ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ పి.వెంకటరమణ,రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ (హోంగార్డ్స్) మోడెం సురేష్,హెడ్ కానిస్టేబుల్ లచ్చయ్య,ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి

**రాంసాగర్ రెవెన్యూ సదస్సుకు విశేష స్పందన-91 అప్లికేషన్లు వచ్చినట్లు వెల్లడి**

**కొడిమ్యాల,జూన్ 09,(ప్రజాజ్యోతి):** భూసమస్యల శాశ్వత పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కొడిమ్యాల ఇంచార్జ్ ఎమ్మార్వో కిరణ్ కుమార్ తెలిపారు.ఈ నెల 3న ప్రారంభమైన సదస్సులు 20 తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో ముగుస్తాయని పేర్కొన్నారు.మండలంలో 14 రెవెన్యూ గ్రామాల్లో ఇప్పటికీ ఆరు గ్రామాల్లో సదస్సులు పూర్తి చేసుకోవడం జరిగిందని తెలిపారు.సోమవారం రాంసాగర్ గ్రామంలో నిర్వహించిన సదస్సులో 91 అప్లికేషన్లు వచ్చినట్లు తెలిపారు.ఆన్లైన్లో భూ సమస్యలు ఉన్న వారు ఆఫీస్ కు రాకుండానే రెవెన్యూ సిబ్బంది గ్రామగ్రామానికి వచ్చి భూ సమస్యలు పరిష్కారం చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ




కార్యక్రమంలో ఆర్ఐ కరుణాకర్,రెవెన్యూ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు ఇళ్ళు లేని పేదలకు వరం

**ఏయంసి వైస్ చైర్మెన్ గడ్డం జీవన్ రెడ్డి**



**కొడిమ్యాల,జూన్09,(ప్రజాజ్యోతి):**పేదప్రజల సొంతింటి కల నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మల్యాల మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు గడ్డం జీవన్ రెడ్డి అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భూమి పూజలో పాల్గొని మాట్లాడారు.గత ప్రభుత్వం కేవలం ఎన్నికల లబ్ధికోసం రెండు పడకల ఇండ్ల మంజూరు పత్రాలను ఇచ్చి నిర్మాణాలను తుంగలో త్రొక్కిందని కాని కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదల కళ్ళలో వెలుగులు పంచడానికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టిందని తెలిపారు.మండలానికి 444 ఇండ్లు కేటాయించినందుకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు కృతజ్ఞతలు తెలియజేశారు.లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి వంశీకృష్ణ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాశం కిషన్ రెడ్డి,నేరెళ్ల అరుణ మోహన్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వినోద్ రెడ్డి,జంగ మల్లేశం,లింగాల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**-జిల్లా విద్యాశాఖాధికారి రాము**



**జగిత్యాల టౌన్,జూన్ 9, (ప్రజాజ్యోతి)ః**ప్రభుత్వ పాఠశాలల్లో పరిశుభ్రత కొరకు ఉపాధ్యాయులకు, పారిశుద్ధ్య కార్మికులకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమంలో సోమవారం రోజున జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఉపాధ్యాయ శిక్షణ కేంద్రంలో అన్ని మండలాల నుంచి ఒక్కొక్క ఉపాధ్యాయులు ఇద్దరు పారిశుద్ధ్య కార్మికులకు పాఠశాలల్లో చేపట్టవలసిన పారిశుద్ధ్య కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖాధికారి రాము మాట్లాడుతూ పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, పచ్చదనంతో కళకళలాడే విధంగా తీర్చిదిద్దాలని అన్నారు. తరగతి గదులతో పాటు మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రముఖ వైద్య నిపుణులు వాసాల శ్రీధర్ మాట్లాడుతూ పారిశుద్ధ్య నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, చేతుల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. జిల్లా సెక్టోరియల్ అధికారి అనుపమ మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యం పాఠశాల పరిశుభ్రత పైనే ఆధారపడి ఉంటుంది అని, పాఠశాలల్లో ఆరోగ్యకరమైన వాతావరణం నెలకొల్పడంలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర కీలకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ గోవర్ధన ప్రసాద్, అభయ్ రాజ్,మండల రిసోర్స్ పర్సన్ లు,పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# మోట్లపల్లిలో బడిబాట కార్యక్రమం



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూన్ 9ః**కార్వ శ్రీరాంపూర్ మండలంలోని మోట్లపల్లి గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు సోమవారం రోజున నిర్వహించారు ప్రతి ఇల్లు తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చదివించాలని ప్రైవేట్ పాఠశాలల మోజులో పడి తల్లిదండ్రులు ఆర్థికంగా నష్టపోవద్దని సూచించారు అనంతరం హైస్కూల్లో పదో తరగతి చదువుతు అత్యధిక మార్కులు సాధించి మొదటి టాపర్గా నిలిచిన ముల్కల స్పందన బొజ్జం వైష్ణవి లను శాలువలతో ఘనంగా సత్కరించి అభినందించారుఈ కార్యక్రమంలో హై స్కూల్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి రాజమౌళి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యాయులు కొండ శ్రీనివాస్ గౌడ్ మహేందర్ మాజీ సర్పంచ్ శ్యామ్ ఉపాధ్యాయుల బృందం విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికీ నీళ్లు, డ్రైనేజీ సదుపాయాలు కల్పించడమే లక్ష్యం

-కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడి

-చొప్పదండిలో రూ.36.3 కోట్ల వ్యయంతో 'వాటర్ ఇంప్రూవ్ మెంట్' స్కీంకు కేంద్ర మంత్రి శంకుస్థాపన

-స్థానిక ఎమ్మెల్యేతో కలిసి భూమిపూజ చేసిన బండి సంజయ్



**చొప్పదండి, జూన్ 9 (ప్రజా జ్యోతి):** అమృత్ 2 పథకం కింద దేశవ్యాప్తంగా పట్టణాల్లో నివసించే వారికి నీళ్లను అందించేందుకు రూ.2 లక్షల 99 వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడించారు. ఇందులో కేంద్ర వాటా కింద 76 వేల 760 కోట్ల రూపాయలనుకేటాయించినట్లు తెలిపారు. మిగిలిన మొత్తాన్ని ఆయా రాష్ట్రాలు, నగర పాలక సంస్థలు సమీకరించుకుంటున్నాయని పేర్కొన్నారు. అందులో భాగంగా అమృత్ 1, అమృత్ 2.0 కింద తెలంగాణలో మొత్తం 6 వేల 876 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. చొప్పదండి పట్టణంలో సోమవారం నల్లలబావి వద్ద స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ తో కలిసి రూ.36.3 కోట్ల వ్యయంతో 'వాటర్ ఇంప్రూవ్ మెంట్' స్కీంకు కేంద్ర మంత్రి శంకుస్థాపన చేశారు. అందులో భాగంగా భూమి పూజ చేశారు. శిలాఫలకాన్ని ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూచొప్పదండి మున్సిపాలిటీలో ప్రతి ఒక్కరికీ సరిపడ నీళ్లను అందించాలనే లక్ష్యంతో అమృత్ 2 పథకం కింద 36 కోట్ల 30 లక్షల రూపాయల నిధులతో పైప్ లైన్, వాటర్ సంప్ ఇతర పనులను చేపట్టేందుకు సోమవారం నల్లాల బావివద్ద స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్యేతో కలిసి శంకుస్థాపన కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం చాలా ఆనందంగా ఉందన్నారు.2015 జూన్ 25న ప్రారంభమైన అమృత్ 1 పథకం కింద (2015-16 నుండి 2019-20 వరకు) కేంద్ర ప్రభుత్వం తన వాటాకింద ఖర్చు 50 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిందన్నారు. అమ్రుత్ స్కీం ద్వారా దేశవ్యాప్తంగా ఇప్పటి వరకు 1 కోటి 34 లక్షల నీటి కనెక్షన్లు అందించగలిగామని చెప్పారు. 1 కోటి 2 లక్షల మురుగునీటి కనెక్షన్లు అందించామని,వీటితోపాటు 2 వేల 411 పార్కులను అభివృద్ధి చేసుకోగలిగామని, 62 లక్షల 78 వేల ఎల్ఈడీ లైట్లను మార్చుకోగలిగామని వివరించారు. 2021లో అమృత్ 2.0 పథకం ప్రారంభమైందని,ఐదేళ్లపాటు ఈ పథకం అమలులో ఉంటుందన్నారు. ఈ స్కీం కింద కేంద్ర, రాష్ట్రాలు, మున్సిపాలిటీల భాగస్వామ్యంతో ఈసారి 2 లక్షల 99 వేల కోట్ల రూపాయల ఖర్చు చేయాలని నరేంద్రమోదీ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఇందులో కేంద్ర వాటా కింద 76 వేల 760 కోట్ల రూపాయలను కేటాయించబోతున్నామని, మిగిలిన మొత్తాన్ని ఆయా రాష్ట్రాలు, నగర పాలక సంస్థలు సమీకరించుకోవాల్సి ఉంటుందన్నారు.మన రాష్ట్రం విషయానికొస్తే అమృత్ 1, అమృత్ 2.0 కింద మొత్తం 6 వేల 876 కోట్లు ఖర్చు చేయబోతున్నమని వివరించారు. ఇందులో కేంద్ర వాటా 3 వేల 591 కోట్ల 72 లక్షల రూపాయలు, రాష్ట్ర వాటా కింద 2 వేల 614 కోట్ల 82 లక్షల రూపాయలని చెప్పారు. ఎంపిక చేయబడిన మున్సిపాలిటీల వాటా 669 కోట్ల 85 లక్షల రూపాయలన్నారు. అమృత్ 1 కింద 11 వందల 53 కోట్లు, అమృత్ 2 కింద 2వేల 438 కోట్ల రూపాయలను నరేంద్రమోదీ ప్రభుత్వం కేటాయించిందనీ తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా విషయానికొస్తే అమృత్ 1, అమృత్ 2 కింద మొత్తం 852 కోట్ల 11 లక్షల రూపాయలు కేటాయించామని,అందులో కేంద్ర వాటా 481 కోట్ల 19 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వ వాటా 297 కోట్ల 55 లక్షలు, మున్సిపాలిటీల వాటా 73 కోట్ల 37 లక్షలన్నారు.అందులో భాగంగానే సోమవారం చొప్పదండి మున్సిపాలిటీలో అమృత్ 2 కింద 36 కోట్ల 30 లక్షల రూపాయల నిధులతో ఇంటింటికీ నీళ్ల అందించాలని లక్ష్యంగాపెట్టుకున్నామన్నారు. ఇందులో కేంద్ర ప్రభుత్వం 17 కోట్ల 89 లక్షలు, రాష్ట్రం వాటా 15 కోట్ల 11 లక్షలు, మున్సిపాలిటీ వాటా 3 కోట్ల 30 లక్షలనీ పేర్కొన్నారు. ఈ పథకము ద్వారా నల్లాల బావివద్ద వాటర్ సంప్, 46.21 కిలోమీటర్ల మేరకు పైప్ లైన్ నిర్మాణం తదితర పనులు చేస్తున్నామన్నారు. ఈ స్కీం ద్వారా 2 వేల 800 నల్లా కనెక్షన్లకు నీటిని సరఫరా చేయబోతున్నామని,నిజానికి మన దేశంలో 40 శాతం జనాభా పట్టణాల్లోనే నివసిస్తోందన్నారు. 2047 నాటికి ఈ సంఖ్య 50 శాతం కంటే ఎక్కువ కాబోతోందన్నారు. పట్టణాల్లో నివసించే వారికి రోజుకు సగటున ప్రతి వ్యక్తికి 136 లీటర్ల నీళ్లు అవసరం. కానీ 60 నుండి 69 లీటర్ల నీరు మాత్రమే అందుతోంది. దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎంతో దూరదృష్టితో నగరాలు, పట్టణాల్లో నివసించే ప్రతి ఇంటికీ సరిపడా నీటిని అందించంతోపాటు, డ్రైనేజీ సౌకర్యం కల్పించి నీటి భద్రతా నగరాలుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో అమృత్ (అటల్ మిషన్ ఫర్ రిజువెనేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్‌ఫర్మేషన్) పథకాన్ని ప్రారంభించారు.వాస్తవానికి చొప్పదండిలో ఎప్పుడో ఈ స్కీంను స్టార్ట్ చేయాల్సి ఉండే. గత ప్రభుత్వంసహకరించకపోవడవల్ల ల్యాండ్ కేటాయించలేదు. లేకుంటే ఈ స్కీం ఇప్పటికే ప్రారంభమయ్యేది. ఇవ్వాళ అన్ని అడ్డంకులను అధిగమించి పథకం పనులకు శ్రీకారం చుట్టడం చాలా ఆనందంగా ఉంది. వచ్చే ఏడాది చివరి నాటికి ఈ పనులను పూర్తి చేసి చొప్పదండి ప్రజలకు ఇంటింటికీ సరిపడా నీళ్లు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.నేను ఎంపీగా ఉన్న సమయంలో స్మార్ట్ సిటీ, అమ్రుత్ నిధులు రావడం కరీంనగర్ పార్లమెంట్ ను అభివృద్ది చేసుకునే అవకాశం లభించడం ఆనందంగా ఉంది. దీంతోపాటు సీఆర్ఐఎఫ్, ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో రోడ్లను నిర్మిస్తున్నాం. ఇవిగాకుండా రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి అనేక అభివృద్ది కార్యక్రమాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. **చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఏమన్నారంటే:**కేంద్ర ప్రభుత్వ సహకారంతో చొప్పదండి పట్టణ ప్రజలకు ఇంటింటికీ నీటిని సరఫరా చేయబోతున్నాం. అతి త్వరలోనే చొప్పదండి ప్రజల దాహార్తిని తీర్చబోతున్నాం. కేంద్ర మంత్రి బండి సంజయ్, సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో చొప్పదండి నియోజకవర్గాన్ని అభివృద్దిలో రాష్ట్రంలోనే ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం.

# భగవాన్ బీర్సా ముండా 125వ వర్ధంతి

- ఘనంగా నిర్వహించిన జీఎస్పీ నాయకులు

**వెంకటాపురం జూన్ 09 ప్రజాజ్యోతిః** ములుగు జిల్లా వెంకటాపురం మండలం గొండ్వాన సంక్షేమ పరిషత్ సంఘం ఆధ్వర్యంలో భగవాన్ బీర్స ముండా 125 వర్ధంతిని బెస్తగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని కొమరం భీం గ్రామంలో సంఘం నాయకులు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి మాట్లాడుతూ..19వ శతాబ్దానికి చెందిన ఒక ప్రముఖ వనవాసీ ప్రజా నాయకుడు భగవాన్ బీర్స ముండా అని తెలిపారు.ఆయన నేతృత్వంలో 19వ శతాబ్దంలో చివరి సంవత్సరాల్లో ఉల్గులాన్ అనే పేరుతో ఒక గొప్ప ఉద్యమం నడిపించారనీ తెలిపారు. ముండా జనజాతి వారు బిర్సాను సాక్షాత్ భగవత్స్వరూపంగా భావించేవారని గుర్తుచేశారు.సుగుణా ముండా,కర్మీ హాతుల కుమారుడైన బిర్సా,1875 నవంబర్ 18వ తేదీన ఝూర?ండ్ రాష్ట్రం రాంచీలో ఉలిహతు గ్రామంలో జన్మించారని సాల్గా గ్రామంలో ప్రాథమిక విద్య తర్వాత ఆయన ఛైబాసా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చదవుకున్నారని తెలిపారు.బ్రిటిష్ పాలకుల అరాచకం వల్ల తన సమాజం ఎదుర్కొంటున్న దుస్థితి గురించి ఆలోచించేవారని గుర్తు చేశారు.

# రామగిరిలో లిటిల్ పెబెల్స్ ఇంటర్నేషనల్ ప్రీస్కూల్ ప్రారంభం

- తెలుగు రాష్ట్రాల్లో 20కి పైగా శాఖలతో విస్తరిస్తున్న ప్రముఖ విద్యాసంస్థ




**రామగిరి, జూన్ 09 (ప్రజాజ్యోతి) :**తెలుగు రాష్ట్రాల్లో ఖ్యాతి గాంచిన లిటిల్ పెబెల్స్ ఇంటర్నేషనల్ ప్రీస్కూల్ ఇప్పుడు రామగిరి మండలంలోని సెంటినరీ కాలనీలో ప్రారంభమైంది. ఇప్పటికే 20కి పైగా బ్రాంచ్లతో విజయవంతంగా సేవలందిస్తున్న ఈ సంస్థ, ఇప్పుడు రామగిరి వాసులకు అందుబాటులోకి వచ్చింది. సాంప్రదాయ విద్యా విధానానికి భిన్నంగా, పిల్లలు ఆడుతూ పాడుతూ నేర్చుకునే విధంగా విద్యా కార్యక్రమాలు రూపొందించబడినట్లు స్కూల్ నిర్వాహకులు తెలిపారు. విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ స్కూల్లో ఫుల్ ఎయిర్ కండిషన్ గదులు, ఫ్లోర్ %డ% సైడ్ మ్యాటింగ్, డోర్ స్లిప్ గార్డులు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కేవలం పాఠ్యపుస్తకాలకు పరిమితమవకుండా, విజువల్ ప్రెజెంటేషన్, ఆడియో విధానాలు ద్వారా బోధన కొనసాగుతుండగా, ఇంగ్లీష్ భాషపై మంచి పట్టు కలిగిన మహిళా అధ్యాపకుల నేతృత్వంలో ఇంటర్నేషనల్ స్టాండర్డ్ విద్యను అందించనున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక తల్లిదండ్రులు మాట్లాడుతూ, చిన్నారుల భవిష్యత్తుకు ఇదొక మంచి అవకాశమని, తమ పిల్లలను ఇక్కడ చేర్పించాలనే ఉత్సాహం ఉందన్నారు. ప్రవేశాలకు సంబంధించి వివరాల కోసం స్కూల్‌ను నేరుగా సంప్రదించాలని నిర్వాహకులు సూచించారు.

# మంత్రిపైనే ఆశలు

-పునరుద్ధరణకు నోచుకోని ఎన్డీఎస్ఎల్

-నిధుల లేమితో జరగని కొండగట్టు అభివృద్ధి

-తీరని కొత్త మండలాల ఆకాంక్ష

-నేడు మంత్రి హోదాలో తొలిసారి జిల్లాకు అడ్లూరి రాక

**జగిత్యాల, మే 9:** రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో ఆదివారం అమాత్యుడిగా బాధ్యతలు చేపట్టిన ధర్మపురి ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌పై ప్రజలు కోటి ఆశలను పెంచుకుంటున్నారు. జిల్లా అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కృషి చేస్తారనే నమ్మకంతో ఉన్నారు. ముత్యంపేట నిజాం దక్కన్ షుగర్ కర్మాగారం (ఎన్డీఎస్ఎల్) పునరుద్ధరణ, కొండగట్టు దేవస్థానం పర్యాటక అభివృద్ధి, ధర్మపురి దేవస్థాన అభివృద్ధి, రోళ్లవాగు ప్రాజెక్టు, సూరారం ప్రాజెక్టుల అభివృద్ధి పనులు, జగిత్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాల భవన నిర్మాణం పూర్తి చేయడం, కోరుట్ల పశు వైద్య కళాశాలకు యూనివర్సిటీ హోదా తదితర సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్న ఆశతో ప్రజలు ఉన్నారు. ఉమ్మడి జిల్లాలో ఏకైక వ్యవసాయాధారిత పరిశ్రమగా గుర్తింపు పొందిన ముత్యంపేట ఎన్డీఎస్ఎల్ కర్మాగారం లే ఆఫ్‌తో మూతపడి ఏడేళ్లుగా తెరుచుకోవడం లేదు. లేఆఫ్ విధించాక యంత్రాల నిర్వహణ ఉండడం లేదు. రూ.300 కోట్ల విలువ చేసే పలు యంత్రాలు ఆయిలింగ్ లేక తుప్పు పడుతున్నాయి. ఎన్డీఎస్ఎల్ చక్కెర కర్మాగారం పరిధిలో 500 మంది పర్మనెంట్, సీజనల్, కాంట్రాక్ట్ వర్కర్లు పనిచేసేవారు. 150 లారీల్లో చెరుకును కర్మాగారానికి చేర్చడం జరుగుతుండేది. ప్రస్తుతం వీరంతా వీధిన పడి ప్రత్యామ్నాయ ఉపాధిని వెతుక్కుంటున్నారు. జిల్లాలో చెరుకు సాగు గణనీయంగా తగ్గిపోయింది. కాంగ్రెస్ సర్కారు ఏర్పడిన అనంతరం ఫ్యాక్టరీలను పునరుద్ధరించడానికి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయడం, ఫ్యాక్టరీ బకాయిలను చెల్లించి రుణ విముక్తి కల్పించడం వంటి చర్యలను తీసుకుంది. ఈ నేపథ్యంలో జిల్లాలో చెరుకు సాగుకు, ఫ్యాక్టరీకి పూర్వవైభవం రావాలన్న ఆకాంక్షతో సంబంధిత వర్గాలున్నాయి.